మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నామినేషన్ల వరకూ ఓటర్ల నమోదు : ఆర్డీవో

**జోగిపేట, ఆగస్టు 22,ప్రభాతవార్త:** ఓటర్ల నమోదు ప్రక్రియ నామినేషన్ల వరకూ కొనసాగుతుందని అందోలు-జోగిపేట ఆర్డీవో పాండు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఇప్పటికే డ్రాఫ్ట్ రోల్స్‌ను పోలింగ్‌స్టేషన్లలో ప్రచురించామన్నారు. ఏమైనా మార్పులు అవసరముంటే అధికారులదృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపోతే పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించబడుతుందన్నారు. ఈ సారి రాబోయే అక్టోబర్ నాటికి కట్ ఆఫ్ డేట్‌గా తీసుకొని, అప్పటివరకు 18సంవత్సరాలు నిండినవారి దరఖాస్తులు తీసుకుని, వారికి ఓటు హక్కు కల్పించనున్నామని అన్నారు. అయితే వీరికి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి ఓటుహక్కు కల్పించబడుతుందని అన్నారు. ఇంకా ఎపిక్ కార్డులో ఏమైనా మార్పులు అవసరముంటే ఫార్మ్ 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అందోలులో తొమ్మిది మండలాల్లో 2,14,399 మంది ఓటర్లుండగా వీరిలో పురుషులు 1,13,209 మంది, మహిళలు 1,15,182 మంది, ట్రాన్స్‌జెండర్లు 3, ఎన్ఆర్ఐలు5, సర్వీస్ ఓటర్లు 48 మంది ఉన్నారని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలి :
### ఉడిపి ఎమ్మెల్యే సురేష్ శెట్టి

**పాపన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కేంద్ర పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కర్ణాటక రాష్ట్రం ఉడిపి ఎమ్మెల్యే సురేశ్‌శెట్టి సూచించారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సురేశ్‌శెట్టి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం పథకాలను తెలంగాణ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో మరోమారు బిజెపి ప్రభుత్వం ఉంటేనే భారతదేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. తెలంగాణలోనూ బిజెపి ప్రభుత్వం ఏర్పడేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అంతకుముందు ఏడుపాయన వనదుర్గా భవాని మాతను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్రియా తండాలో గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, పార్లమెంట్ విస్తారక్, మండల శాఖ అధ్యక్షులు సంతోష్‌చారి, నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెదక్‌లో కెసిఆర్ ప్రగతి శంఖారావ సభ

- సమీకృత కలెక్టరేట్, ఎస్పీ, బిఆర్ఎస్ పార్టీ భవనాల ప్రారంభోత్సవం
- మెదక్ సభలో కొత్త పథకాల ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి హరీష్‌రావు



ప్రగతి శంఖారావ సభ ఏర్పాట్ల దృశ్యం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో/మెదక్ రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు సిఎం కేసీఆర్ రానున్నారు. అభ్యర్థుల ప్రకటన అనంతరం నిర్వహిస్తున్న సభకు ప్రగతి శంఖారావ సభగా నామకరణం చేశారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఆసరా పథకాన్ని 4 వేలు చెల్లించడంతో పాటు బీడీ కార్మికుల టేకేదార్, ప్యాకేజెర్లకు ఆసరా పింఛన్ అందించే పథకాలను సిఎం కేసీఆర్ మెదక్ సభ నుండి ప్రారంభించనున్నారు. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా పరిపాలన సౌలభ్యం కోసం అన్ని జిల్లా కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మించిన సమీకృత కార్యాలయాల భవన సమూహాన్ని, జిల్లా ఎస్పీ కార్యాలయ భవనం, బీఆర్ఎస్ పార్టీ భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి తన్నీరు హరీష్‌రావు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలతో కలిసి భవనాల పనులు, ప్రగతి శంఖారావ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ప్రారంభించే కొత్త పథకాలతోపాటు కార్యాలయాల భవనాలను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్డు మార్గం ద్వారా మెదక్ చేరుకోనున్నట్లు తెలిపారు. దేశంలోనే ఏ పార్టీ ప్రకటించని విధంగా ఒకే సారి 115 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఒకే సారి అభ్యర్థులను ప్రకటించడం తమ ఆత్మ విశ్వాసానికి నిదర్శనమన్నారు. అభ్యర్థులను ప్రకటించిన తరువాత కార్యకర్తలు, నాయకుల్లో నూతన ఉత్సాహం మొదలైందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. మా బలం రైతులు, మహిళలే అని, మాకు యువత, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే మాకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాలనే కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో చేతి వృత్తులను ప్రోత్సహించేందుకు లక్ష రూపాయలు అందిస్తుంటే ఆ పథకాన్ని కాపీ కొట్టిన కేంద్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అప్పుగా ఇస్తుందన్నారు. అభ్యర్థుల ప్రకటన, కేసీఆర్ వ్యూహంతో ప్రతిపక్షాలు అతలాకుతలం అవుతున్నాయని, ప్రతిపక్ష పార్టీలకు అభివృద్ధి సంక్షేమంపై మాట్లాడే సత్తా లేక దుష్ప్రచారాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణలో ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తుందని, ఉమ్మడి జిల్లాకు వ్యక్తి కేసీఆర్ అని ఆయనకు ఈ జిల్లాపై ప్రేమ ఎక్కువ ఉంటుందనడానికి నిదర్శనం మెదక్ జిల్లా అభివృద్ధే అన్నారు. పేరుకే జిల్లా ఉన్న మెదక్ నేడు కొత్త జిల్లాగా ఏర్పడటమే కాకుండా స్వంత భవనాలను ప్రారంభించుకుంటుందని, 100 కోట్లు ఘనపూర్ ఆనకట్ట అభివృద్ధి, ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి, నాలుగు లైన్ల రహదారుల నిర్మాణమే జిల్లా విజయ పరంపర కొనసాగిస్తుందన దానికి నిదర్శనమన్నారు. అభ్యర్థుల ప్రకటన అనంతరం నిర్వహించే తొలి ప్రగతి శంఖారావ సభను ప్రజలు, రైతులు, మహిళలు, యువకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. సభకు హాజరై కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఉన్నారు.

**రోడ్డు మార్గాన రానున్న కెసిఆర్..**

ఉదయం 11గంటలకు ప్రగతిభవన్ నుండి బయలుదేరి రానున్న కేసీఆర్‌కు గుమ్మడిదల వద్ద మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలకనున్నారు. నర్సాపూర్, కొడిపల్లి మీదుగా మధ్యాహ్నం 1 గంటల వరకు మెదక్ చేరుకొని మొదట భారాస పార్టీ జిల్లా కార్యాలయాలన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1.20 గంటలకు ఎస్పీ కార్యాలయం, మధ్యాహ్నం 1.45 గంటలకు సమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అక్కడే అధికారులతో జిల్లా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం స్థానిక సీఎస్ఐ గ్రౌండ్‌లో నిర్వహించే ప్రగతి శంఖారావ సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రజలకు ప్రగతి నివేదన చేయనున్నారు.

**సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ రమేష్ నాయుడు**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ రమేష్ నాయుడు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయాన్ని, అక్కడి బహిరంగ సభ స్థలాన్ని సందర్శించారు. సీఎం సభ వేదిక, రాకపోకల రూట్ మ్యాప్ ఏరియాను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శిని, మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, మెదక్ పట్టణ సీఐ వెంకట్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.



పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ గరిమ అగర్వాల్

## జప్తిసింగాయపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలను సందర్శించిన డిప్యూటీ కలెక్టర్

**ములుగు, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జప్తిసింగాయపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలను సిద్దిపేట జిల్లా డిప్యూటీకలెక్టర్ గరిమ అగర్వాల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ వేదవతి, సర్పంచ్‌లు కొండల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డితోకలిసి గ్రామంలో వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలను సందర్శించారు. అనంతరం గ్రామపంచాయతీలో రికార్డులు, గ్రామపంచాయతీ జూనియర్ సెక్రటరీలకు సంబంధించి నాలుగు సంవత్సరాల రెగ్యులరైజేషన్ ప్రొఫైల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిఓ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు దీప్తి, పద్మ, సతీష్‌గౌడ్, బాలచందర్, తిరుపతి, రహీం, ప్రభాకర్‌రెడ్డి, అమృతరాజ్, అఫ్జల్, రాజు, స్వామి పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్లను సందర్శించిన అడిషనల్ డిసిపి

**మర్కుక్/ములుగు/వర్గల్, ఆగస్టు 22(ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని మర్కుక్, ములుగు, గౌరారం పోలీస్‌స్టేషన్లను మంగళవారం అడిషనల్ డిసిపి ఎస్.మల్లారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల గురించి సంబంధిత ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిసి కెమెరాల పనితీరు ఎలా ఉందని ఆరా తీశారు. సిసి కెమెరాలు పని చేయకపోతే సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి వెంటనే మరమ్మతు చేయించాలని సూచించారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ విధులు సక్రమంగా నిర్వహించాలని, డయల్ 100కు కాల్‌వస్తే వెంటనే స్పందించాలన్నారు. సరైన సమయంలో అక్కడికి వెళ్లి సమస్య పరిష్కరించాలని సూచించారు. కేసుల ఛేదనలో టెక్నాలజీ బాగా ఉపయోగించాలని సూచించారు. పరిశుభ్రత పచ్చదనంతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి, మర్కుక్, గౌరారం ఎస్ఐలు శంకర్, విజయభాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించడంలో
## నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
### ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



ఓఎస్‌డి బాల్‌రాజుకు వినతి పత్రం అందజేస్తున్న రెండో ఏఎన్ఎంలు

రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేస్తుందని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్డు ఎంపిడిఓ కార్యాలయంలో ఏఐటీయూసి అధ్వర్యంలో రెండో ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 7వ రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సమ్మెకు దిగిన ఏఎన్ఎంలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. రెండో ఏఎన్ఎంలను వెంటనే క్రమబద్ధీకరణ చేసి న్యాయం చేయాలన్నారు. రెండో ఏఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేసే వరకు ఏఐటీయూసి అండగా నిలుస్తుందన్నారు. అనంతరం ర్యాలీగా బయలు దేరి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఓఎస్‌డి బాల్‌రాకు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు చక్రదరు, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, సా ్వమి, రాజు, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, ఉపాధ్యక్షులు అందె అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి బెక ్కంటి సంపత్, బిక్షపతి, కృష్ణ తదితరులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రెండో ఏఎన్ఎంలు రామ పద్మ, సుశీల, బాల్‌లక్ష్మీ, స్వరూప, రాజకుమారి పాల్గొన్నారు.

## జాతీయ సదస్సుకు ఎంపికైన ఎంఈఓ అంజయ్య

**పుల్కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాజస్థాన్ రాష్ట్రంలోని మౌంట్ ఆబులోని బ్రహ్మకుమారి సంస్థ నిర్వహించే జాతీయ సదస్సు (విద్యా, నైతిక, ఆధ్యాత్మిక, రాజయోగ మెడిటేషన్)కు ఉమ్మడి పుల్కల్ మండల విద్యాధికారి డి అంజయ్య ఎంపిక అయ్యారు. ఈ నెల 23వ తారీఖు నుంచి 26వ తేదీ వరకు కొనసాగే సదస్సులో ఎంఈఓ అంజయ్య పాల్గొననున్నారు. జాతీయ సదస్సులో పాల్గొంటే వ్యక్తిగతంగా, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్యా, నైతిక, ఆధ్యాత్మిక విలువలు బోధించడానికి ఉపయోగపడుతుందని ఎంఈఓ ఆంజయ్య పేర్కొన్నారు. జాతీయ సదస్సుకు ఎంపికైన ఎంఈఓ అంజయ్యను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

## ముదిరాజ్‌లంటేనే బిఆర్ఎస్‌కు చిన్న చూపు

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఆగస్టు 22, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ పదేళ్ల కాలంలో ముదిరాజ్‌లను ఏనాడు పట్టించుకోలేదని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మండిపడ్డారు. మంగళవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్‌లు కీలక పాత్రను పోషించారని గుర్తు చేశారు. ముదిరాజ్‌లకు దామాషా ప్రకారం 12 సీట్లు ఇవ్వాల్సి ఉండగా ఒక్కటీ ఇవ్వలేదన్నారు. పటాన్‌చెరువు నీలం మధు ముదిరాజ్ లాంటి నాయకులు ఎంతో మంది బిఆర్ఎస్‌లో ఉన్నారని గుర్తు చేశారు. ముదిరాజ్‌లను పక్కనబెట్టి ఉన్నత వర్గాలకు బిఆర్ఎస్ టికెట్ల కేటాయింపులో పెద్ద పీఠ వేసిందన్నారు. ఇప్పటికైనా ముదిరాజ్‌లు ఎకమై బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్, వికాస్, యాదగిరి, భారత్, శివ, చందు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న అస్సాం ఎమ్మెల్యే

## బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి
### అస్సాం ఎమ్మెల్యే దిగంత కళిత

**బెజ్జంకి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** బిజెపిని రానున్న ఎన్నికల్లో గెలిపించి అధికారం చేపట్టేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని అస్సా ం రాష్ట్ర ఎమ్మెల్యే దిగంత కళిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షులు దోనె అశోక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. అలాగే గ్రామాల్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పార్టీ స్థితిగతులపై చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పవన్, వెంకన్న,అజయ్ వర్మ, నాగరాజు, జగన్‌రెడ్డి, అనిల్‌రావు, మల్లేశం,రాజు, జ్యోతి, సత్యనారాయణ, వెంకటేశం, అంజి యాదవ్, రవికుమార్‌గుప్తా, బాగయ్య, గంగాధర్, రామచంద్రం, క్రాంతికుమార్, సంపత్, ఎల్లం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కొహెడలో...**



కోహెడలో మాట్లాడుతున్న ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే

దేశంలో ప్రధాని మోడీ మచ్చలేని పాలన సంస్కరణలతో ముందుకు సాగుతున్నారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఉత్తరప్రదేశ్ మొహాలీ ఎమ్మెల్యే శాంశాంక్ త్రివేది అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అధ్వర్యంలో నిర్వహించిన పార్టీ శ్రేణుల కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో బిజెపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అనంతరం మోడీ అదేశాల మేరకు గ్రామాల్లో అశ వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్ల, అయాల పనితీరు వారి కష్టసుఖాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అలాగే డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ ఇంద్రసేనరెడ్డి, విశ్రాంత అధ్యాపకులు సింగిరెడ్డి మల్లారెడ్డి, వనపర్తి మల్లేశం, కనగండ్ల శ్రీనివాస్ ఇండ్ల వద్దకు వెళ్లి అయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకలు స్వరూప, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సయ్యగౌడ్, శ్రీనివాస్, తిరుపతి, రజినీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, దామోదర్‌గౌడ్, శేఖర్, సతీష్, రమేష్, రాజు, కిష్టారెడ్డి, రాంచంద్రారెడ్డి, రాజు, ప్రబాకర్‌రెడ్డి, సాగర్‌రావు, తిరుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో మొక్కలు నాటి సంరక్షిద్దాం
### కౌన్సిలర్ శ్రీనివాస్

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారంలో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షిద్దామని పట్టణ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వార్డులో అయన హరిత హారంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. మొక్కలు నాటడడం వనల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పాల కాపాడాలన్నారు. మొక్కలు నాటడడం ఎంత ముఖ్యమో వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. మొక్కలు చెట్లుగా ఎదిగితే రాబోయే తరాలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సాయి, యాదగిరి, అర్‌పి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కారం కాని సమస్యలపై పోరాడాలి
### -బిజెపి బీదర్ ఎమ్మెల్యే డాక్టర్ శైలేంద్ర



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీదర్ ఎమ్మెల్యే డాక్టర్ శైలేంద్ర

**జహీరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అపరిష్కృతంగా ఉంచిన ప్రజా సమస్యలపై బిజెపి నాయకులు పోరాడాల్సిన అవసరం ఉందని కర్ణాటకలోని బీదర్ బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ శైలేంద్ర బెళదలే అన్నారు. సోమవారం పట్టణంలోని రంజోల్‌లో నిర్వహించి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమానికి డాక్టర్ శైలేంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జహీరాబాద్ పట్టనంలో 69 బూతులు,19 శక్తి కేంద్రాల్లో పరిష్కారం కాని సమస్యలు (డబుల్ బెడ్ రూం, డ్రేనేజి సమస్య, కాలువలు, రోడ్లు తదితర సమస్యలపై పార్టీ నాయకులు ఉద్యమించి సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించక పోవడం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. పట్టణంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని వాపోయారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచందర్ రాజనర్సింహా, నౌబార్ జగన్నాథ్, చింతల్ ఘట్ సుదీర్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ పాటిల్, విజేందర్‌రెడ్డి, పూల సంతోష్, రాఘవేందర్ నాయక్, మోహన్, అర్చన శారద, దుర్గేష్, సాయి స్వావమి, కృష్ణకాంత్, బోదరాజు, విఠల దత్తు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి
### -బిజెపి మహారాష్ట్ర ఎమ్మెల్యే పంకజ్ రాజేశ్‌గోయల్

**జగదేవ్‌పూర్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):**

గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహారాష్ట్ర బిజెపి ఎమ్మెల్యే పంకజ్ రాజేశ్‌గోయల్ అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని ఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో జగదేవ్‌పూర్, మర్కుక్ మండలాల బిజెపి పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నదని, బిఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి పల్లెలో పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి పార్టీ పనిచేస్తుందని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు దళితబంధు, గృహలక్ష్మి పథకాలు అర్హులందరికీ అందించాలనే డిమాండ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గురువారెడ్డి, కప్పర ప్రసాద్‌రావు, బిజెపి బిసిసెల్ ఉపాధ్యక్షుడు గర్నెపల్లి కృష్ణమూర్తి, పార్టీ ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మర్కుక్ మండల అధ్యక్షుడు రమేష్, మండల ఇన్‌ఛార్జి శ్రీనివాస్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గణేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు కుమార్, అజిత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పంకజ్ రాజేశ్‌గోయల్



## కింగ్‌లకు దక్కని లిక్కరు దుకాణాలు
### షురువైన బేరసారాలు

**జహీరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని 17 మద్యం దుకాణాలు లిక్కర్ కింగ్‌లుగా చెలామణి అవుతున్న బడా వ్యాపారులకు లక్కీ డ్రాలో మద్యం దుకాణాలు దక్కపోవడంతో వ్యాపారుల ఆశలు అడియాశాలు అయ్యాయి. మద్యం దుకాణాలను ఎలాగైన దక్కించుకోవాలని బడా వ్యాపారులు తమతో పాటు తమ బినామీలతో టెండర్‌లు వేయించిన కొందరి ఫలితం లేకుండా పోయినట్లు తెలుస్తోంది. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో డ్రా పద్ధతిలో మద్యం దుకానాలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కేటాయించిన విషయం పాఠకులకు విధితమే. మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఒక్కో వ్యాపారి 30 మంది అనుచరులతో ధరఖాస్తులు చేయించిన లక్ లేక లక్కీ డ్రాలో దుకాణం మంజూరు కాని వ్యాపారులు నిరాశకు లోనుకాకుండా దుకాణాలను దక్కించుకున్న వారితో బేరసారాలకు యత్నించడం షురూ చేశారు. దుకాణాలను దక్కించుకున్న వారికి గుడ్ విల్ కింద లక్షల్లో చెల్లించి ఎలాగైన దుకాణాలను తామే నడిపేలా చర్యలు తీసుకుంటున్నారు. త్వరలో శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలు ఉండటంతో మద్యంకు బలే గిరాకి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

## అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె
### రోడ్డెక్కని పల్లె వెలుగు బస్సులు



డిపోకే పరిమితమైన పల్లె వెలుగు బస్సులు

**జహీరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** అద్దె బస్సు డ్రైవర్లు ఆకస్మికంగా సమ్మెచేయడంతో పల్లె వెలుగు బస్సులు డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు పాట్లు పడాల్సి వచ్చింది. జహీరాబాద్ ఆర్టీసి డిపోలో ప్రయివేటు అద్దె బస్సు డ్రైవర్లు అకస్మాత్తుగా మంగళవారం సమ్మెకు సై అనడంతో ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు రోడెక్కలేకపోయాయి. సంగారెడ్డి, హైద్రాబాద్ పట్టణాల వైపు వెళ్లాల్సిన బస్సులు డిపోలోనే ఆగిపోవడంతో ప్రయాణీకులు పడరాని పాట్లు పడ్డారు. ఇటీవల ప్రైవేటు బస్సు డ్రైవర్లు కర్ణాటక బస్సు డ్రైవర్‌పై దాడి చేయడం, సదరు వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయడం, ఆర్టీసి అధికారులు ముగ్గురు డ్రైవర్లను విధుల నుంచి తొలగించడంతో నిరసన వ్యక్తం చేస్తూ సమ్మెకు పూనుకున్నారు. ఆర్టీసి అధికారులు తమకు ఎలాంటి రక్షణ కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని డ్రైవర్లు విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డిపో పరిధిలోని 43 ప్రైవుటు అద్దె బస్సులు డిపోలోనే ఆగిపోయాయి. సమ్మె చేస్తున్న డ్రైవర్లతో డిపో మేనేజర్ జి వెంకట సూర్యనారాయణ చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామి చేయడంతో డ్రైవర్లు శాంతి సమ్మెకు స్వస్తి పలకడంతో సాయంత్రం నుంచి బస్సులు రోడ్డెక్కి రయ్ రయ్ మంటూ పురుగులు తీశాయి.

## సర్పంచ్ మృతి పట్ల మంత్రి సంతాపం

**సిద్దిపేట రూరల్, అగస్టు 22, ప్రభాతవార్త :**

సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ సర్పంచ్ ఎల్లవ్వ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడతు మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ ఎల్లవ్వ మృతి పట్ల మంత్రి హరీష్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. నిత్యం గ్రామ అభివృద్ధికి పరితపిస్తు గ్రామానికి అందించిన సేవలను మంత్రి కొనియాడారు. కుటుంబీకులకు అండగా ఉంటామని పేర్కొన్నారు.



ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ దంపతులు

### ఎమ్మెల్యేను సన్మానించి చౌటకూరు సర్పంచ్

**చౌటకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రానున్న శాసనసభ ఎన్నికల్లో అందోల్ స్థానంనుంచి రెండోసారి పోటీచేసేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కు సిఎం కేసిఆర్ అవకాశం కల్పించడంతో చౌటకూరు సర్పంచ్ వీరమణి మొగులయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, నాయకులు దర్శన్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్, జాఫర్, ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనివాస్‌నగర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని 5గుళ్ల పోచమ్మ తల్లి ఆలయం పరిసరాల్లో మంగళవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కాలనీ వాసుల విన్నపంమేరకు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కాలనీలోని లైబ్రరీ నుంచి 5 గుళ్ల పోచమ్మ తల్లి ఆలయం వరకు గల రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభాలతో ప్రజలు పడుతున్న పాట్లను పరిష్కరించేందుకు విద్యుత్ స్థంభాలను విద్యుత్ ఏఈ సంజీవరావు సహకారంతో తొలగింపచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్‌యాదవ్, సీఎం మల్లేష్, మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నందరెడ్డి, గడ్డం కుమార్, ఎల్వర్తి మల్లేశం, గంగు నాజరాజు, ఎర్ర దశరథ్, బంటు నర్సింహా, బంటు సత్యనారాయణ, యాదయ్య, మంగలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : డిఎం



మాట్లాడుతున్న డిపో మేనేజర్ మల్లేషయ్య

**నాగల్‌గిద్ద, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఆర్టీసి ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేశయ్య సూచించారు. మండల పరిధిలోని ఊట్‌పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు రోడ్డును మేనేజర్ మల్లేశయ్య పరిశీలించారు. గ్రామం నుంచి 50 మంది విద్యార్థులు మోర్గి మోడల్ కళాశాలకు వెళుతుంటారని, బస్సు సౌకర్యం లేక వారు అవస్థలు పడుతున్నట్లు గ్రామస్థులు మల్లేశయ్య దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామి చేశారు. కార్యక్రమం లో ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, డిపో ఇంచార్జి పాండు, బాధ్యులు,నాయకులు రమేష్, భీమన్న, దేవారెడ్డి పాల్గొన్నారు. =

### ఎమ్మెల్యే జీఎంఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్



ఎమ్మెల్యే జీఎంఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ పటాన్‌చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్ గూడెం మహిపాల్‌రెడ్డికి మూడోసారి కేటాయించడంతో మంగళవారం అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,నాయకులతో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ విజయం ఖాయమని తెలిపారు.

### అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలు అందించాలి



మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** అర్హులైన వారందరికీ దళిత బంధు, గృహలోఈ్మ, బీసీబంధు తదితర పథకాలను ప్రభుత్వం అందించాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలోని పార్టీకార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రవాస్ యోజనలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో బసవ కళ్యాణ్ ఎమ్మెల్యే శరన్ షెల్గార్ పర్యటిస్తున్నారని, బుధవారం పెద్దశంకరంపేట బీజేపీ కార్యాలయంలో బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారని వివరించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పలు కొత్త పథకాలను ప్రవేశపెడుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రవణ్‌కుమార్, దమ్ము సాయిలు, కిషన్, కృష్ణ, సంగమేశ్వర్, సుధాకర్, రాజు కుమార్, విజయ్ కుమార్, అనిల్, సురేష్ భూషన్, బాబు రాథోడ్ పాల్గొన్నారు.

### నేడు ఈఎంఆర్ఐ ఈఎంటికి దరఖాస్తులు ఆహ్వానం

**పుల్కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో నిర్వహించే ఈఎంఆర్ఐ సంస్థలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) కొరకు అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలని సిద్దిపేట ప్రోగ్రాం మేనేజర్ షేఖ్ సలీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఎస్‌సి నర్సింగ్, బి ఫార్మా, డి ఫార్మా, డిఎంఎల్‌టిలు పూర్తి చేసి 30 సంవత్సరాల లోపు వారు ధరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 23న తమ ఒరిజినల్, జిరాక్సు పత్రాలతో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం అయ్యే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9100799162ను సంప్రదించాలని షేఖ్ సలీం పేర్కొన్నారు.

# గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** గొల్ల కురుమలు అందరూ ఆర్థికాభివృద్ధిరి ప్రభుత్వం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని జూకల్‌లో ఏడు యూనిట్లు, సంగారెడ్డిపేటలో నాలుగు యూనిట్లు, మార్చెడ్‌పల్లిలో ఒక యూనిట్ మొత్తం 12 యూనిట్లకు సంబంధించిన గొర్రె పిల్లలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. గొల్ల, కురుమలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. కుల వృత్తులను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బుధవారం మెదక్‌లో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ రోషన్‌రెడ్డి, ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, ఎంపీటీసీలు దత్తు, వీణ సుభాష్‌గౌడ్, సర్పంచి జగన్‌మోహన్‌రెడ్డి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం, నాయకులు వేణుగోపాల్ గౌడ్, శంకర్‌గౌడ్, అడివయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

### పిజి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సిఎం హామీ ఇవ్వాలి

**-ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్**

**పాపన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో పిజి, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుకు సిఎం కెసిఆర్ హామీ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ఆదర్శ్, జిల్లా నాయకులు జగన్‌లు డిమాండ్ చేశారు. ఈ నెల 23వ తారీఖున మెదక్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరువుతున్న సిఎం కెసిఆర్ ఉన్నత విద్యా సంస్థలకు సైతం శంకుస్థాపనలు చేయాలని సూచించారు. మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉండగా కేవలం ఇద్దరే మండల విద్యాధికారులు విధులు నిర్వహిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, రెసిడెన్షియల్, గురుకుల, సంక్షేమ వసత గృహాల విద్యార్థులకు పౌష్టికాహారం అందచేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. జిల్లాకు ఉన్నత విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించాలని, లేనిఎడల క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు నిఖిల్, సహాయ కార్యదర్శి చరణ్, నాయకులు వేణు, రాజు, పాల్గొన్నారు.

### పటాన్‌చెరు టికెట్ నీలం మధుకు ఇవ్వాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు

**రామచంద్రాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** పటాన్‌చెరు శాసనసభ టికెట్ యువనేత నీలం మధుముదిరాజ్‌కు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎంఆర్ యువసేన నాయకులు మంగళవారం నిరసనకు దిగారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ గ్రామ ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు రవిచారి, రమేష్, బాల కృష్ణ మాట్లాడుతూ నీలం మధుముదిరాజ్ బిఆర్ఎస్ అభ్యున్నతికి, ఎన్ఎంఆర్ యువసేనను ఏర్పాటుచేసి పటాన్‌చెరు నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనిషిగా ఎదిగారని, అలాంటి వ్యక్తికి అవకాశం కల్పించకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది ముదిరాజ్‌లు ఉన్నా ఒక్క ఎమ్మెల్యే స్థానం కేటాయించకపోవడం ముదిరాజ్‌లను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్ మరోసారి ఆలోచించి మధుకు పటాన్‌చెరు టికెట్‌ను కేటాయించాలని వినతిచేశారు. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సురేష్, మహేష్, రాములు, అనంతయ్య, నర్సింలు, తలారి వెంకటేష్,మన్నె కృష్ణ, యువ కిషోర్, సుభాస్, సురేందర్ పాల్గొన్నారు.

### సిఎం సభను విజయవంతం చేయాలి

**పెద్దశంకరంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నేడు మెదక్‌లో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా సీడీసీ చైర్మన్, ఖేడ్ నియోజకవర్గ జన సమీకరణ ఇంచార్జి కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పెద్దశంకరంపేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు అధ్యక్షతన మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 23న మెదక్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన కలెక్టరేట్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి సభకు నిరాయణఖేడ్ నియోజకవర్గం నుండి 12 వేల మంది, పెద్దశంకరంపేట మండలం నుండి 5 వేల మందిని ప్రత్యేక వాహనాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, స్వప్న రాజేశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి



కేతకి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

### కేతకి ఆలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పూజలు

**ఝరాసంగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో జహీరాబాద్ శాసనసభ స్థానం నుంచి పోటీ చేసేందుకు మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు అవకాశం దక్కడంతో మంగళవారం శ్రీకేతకి సంగమేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావును అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలుచేసి తీర్థప్రసాదాలు అందించి శాలువా, పూలమాలలతో సత్కరించారు.అంతకుముందు గ్రామానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు వచ్చినట్లు తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు టపాసులు పేలుస్తూ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాచయ్యస్వామి, ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, ఎంపిటిసి సభ్యులు మాలిపటేల్ రజనీప్రియ సంతోష్ పాటిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటి ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను అభినందించిన ఎంపి బిబి పాటిల్

**జహీరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసనసభ స్థానం నుంచి మరోసారి సిట్టింగ్ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు అవకాశం కల్పిస్తూ బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అవకాశం కల్పించడంతో మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును ఎంపి బిబి పటిల్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తనకు మరో మారు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే మాణిక్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు



మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలు

**సదాశివపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసనసభ నుంచి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తూ సోమవారం సిఎం కెసిఆర్ జాబితా విడుదల చేయడంతో మండలంలోని ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయానికి మండలంలోని నాగాసాన్‌పల్లి సర్పంచ్ లక్ష్మీచంద్రశేఖర్ అనుచరులతో చేరుకుని చింత ప్రభాకర్‌కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, గ్రామస్థులు, బిఆర్ఎస్ నాయకులు గణేష్, సంగమేశ్వర్, రమేష్, శంకర్, శివకుమార్, దశరథ్, బిక్షపతి, మల్లేశం పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గజగట్లపల్లిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలకృష్ణ, సుప్రభాత్‌రావ్ పిలుపు మేరకు మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ప్రకటించిన డిక్లరేషన్‌ను చాటి చెబుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో అధికారంలోకి వచ్చాక చేసి చూపిస్తామని, ఉచిత విద్య, వైద్యం అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమని, అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రూపాయల రుణమాఫీ అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టపెడుతారని దీమా వ్యక్తం చేశారు. కారక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌గౌడ్, నాయకులు గోవర్ధన్, అశోక్‌నాయక్, నర్సాగౌడ్, నర్సయ్య, సిద్దిరాంలు, రవించందర్, శ్రీను, వెంకట్, గోపాల్, ఆంజనేయులు, శివకుమార్, పెంటయ్య, మల్లేష్, నవీన్‌చౌదరి,భిక్షపతి, అర్జున్, కిషన్, నర్సింలు నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



గజగట్లపల్లిలో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# సిఎం సభకు భారీ సంఖ్యలో జనాలను తరలిస్తాం

**కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయం, పోలీస్ కార్యాలయం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించేందుకు నేడు (బుధవారం) సిఎం కేసీఆర్ మెదక్‌కు రానున్న నేపథ్యంలో కొల్చారం మండలంలోని 21 గ్రామ పంచాయతీల నుండి అధిక సంఖ్యలో జనాలను తరలిస్తామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, సీఎం పర్యటన మండలఇంచార్జి, మార్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, నాయకులు ముత్యంగారి సంతోష్‌కుమార్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్ అధ్యక్షతన కిష్టాపూర్ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్‌లో జరగబోయే సీఎం కేసీఆర్ సభకు కొల్చారం మండలం నుండి ఆరు వేల మందిని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం, తండా నుండి వాహనాల్లో కార్యకర్తలను,ప్రజలను తరలించాలని, అందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచి తిరుణగారి గోదావరి వెంకటరాములు, మాజీ సర్పంచి సునితా వెంకట్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోరబోయి కాశీ, దేవన్నగారి శేఖర్, నాయకులు వడ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్‌గుప్త

### ముదిరాజ్‌లకు ఒక్క సీటు కేటాయించకపోవడం దారుణం

**పాపన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులానికి చెందిన ఏ ఒక్కరికి శాసనసభ స్థానాల నుంచి పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకపోవడం పట్ల సంఘం మండల నాయకులు నీరుడి సత్యంముదిరాజ్, పుట్టి కిరణ్‌ముదిరాజ్ విచారం వ్యక్తం చేశారు. శాసనసభలో ముదిరాజ్‌ల గొంతు వినిపించకుండా శాసనసభ స్థానాలను కేటాయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ముదిరాజ్‌ల ఓట్లతో పదవిని అధిష్టించిన సిఎం కేసిఆర్ వారిని విస్మరించడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లు తగు గుణపాఠం చెప్పడం తథ్యమని వారు హెచ్చరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరు స్థానం నీలం మధుముదిరాజ్‌కు, సంగారెడ్డి నుంచి పులిమామిడి రాజుముదిరాజ్‌కు టికెట్లు ఇవ్వకుండా ముదిరాజ్‌లను దూషించిన కౌశిక్‌రెడ్డికి టికెట్ కేటాయించడాన్ని ముదిరాజ్‌లు గమనిస్తున్నారని, ఎన్నికల్లో ముదిరాజ్‌లు తగు విధంగా బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ముదిరాజ్‌లను విస్మరించిన బిఆర్ఎస్ పార్టీ నుంచి బండ ప్రకాశ్ బయటకు రావాలని సూచించారు. త్వరలోనే బిఆర్ఎస్‌పై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కార్యచరణను ప్రకటిస్తామన్నారు.

### ముదిరాజ్‌లకు ఒక్కస్థానం కల్పించక పోవడం సిగ్గుచేటు

**మాజీ సర్పంచ్ గుర్రాల అశోక్‌ముదిరాజ్**

**నర్సాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 60 లక్షల మంది జనాబా కలిగిన ముదిరాజ్‌లకు బిఆర్ఎస్ పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం కేటాయించకపోవడం సిగ్గుచేటని రుస్తుంపేట మాజీ సర్పంచ్ గుర్రాల అశోక్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలను అవలంభిస్తుందన్నారు. ఇప్పుడైన ముదిరాజ్‌లు కళ్లు తెరిచి ఒకసారి ఆలోచించాలన్నారు.ముదిరాజ్‌లు కేవలం చేపలు పట్టడం, ఓట్లు వేయడం తప్ప ముదిరాజ్‌లు ఎమ్మెల్యేలు కావడానికి అర్హులు కారా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ లసత్తా చూపి బిఆర్ఎస్ ఎర్టీకి ఓట్ల తో తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణాలో ఉన్న బిసి లు, ఎస్సీలు, ఎస్టీలు,మైనార్టీల కులాల వారిగా ఎమ్మెల్యే సీట్లు కేటాయించి గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.

### వరసిద్ది సన్నిధిలో భక్తుల సందడి

**న్యాల్‌కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీవరసిద్ది వినాయకుడి ఆలయం భక్తులతో సందడిగా మారింది. శ్రావణ మాసంతోపాటు వినాయకుడికి ఇష్టదినమైన మంగళవారం కావడంతో హద్నూర్ గ్రామస్థులు, పరసిర గ్రామాలు, జహీరాబాద్ మండలంలోని దిడిగి, కొత్తూర్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వయంభూవు విగ్రహానికి చందన లేపనం చేసి రంగురంగు పూలు, గరకతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**మనూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో డాల్ఫిన్ దాబాలో మంగళవారం విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో కొనసాగిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. రామాగౌడ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరానికి చేరుకున్న ప్రజలకు వైద్య పరీక్షలు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, నాయకులు సిరూర్ సాయిలు, అంబగౌడ్, రాజు, శంకర్ గౌడ్, యూసుఫ్, అంజుగౌడ్, కుర్ధం శ్రీనివాస్, దుమ్మ రాజు, శంకర్ గౌడ్, క్రిష్ణమూర్తి, క్రిష్ణ, జిన్నా, అశోక్, క్రిష్ణగౌడ్, పవన్, మహేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

**మనూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఉచిత డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తు చేసుకున్న యువకులకు మంగళవారం ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్, నారాయఖేడ్ ఎమ్మెల్యే తనయుడు మహారెడ్డి రోషన్‌రెడ్డి రిజిస్ట్రేషన్ పత్రాలను అందచేశారు. డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారికి అందేలా చూస్తామని రోషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి రోజు 50 మంది చొప్పున రిజిస్ట్రేషన్ పత్రాలను అందడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్, ఉవత అధ్యక్షులు బిరేదార్ శివశంకర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ముజీబ్, యువకులు పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం అందజేత

**రామచంద్రాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** అకాల మృతి చెందిన రామచంద్రాపురం ఎస్సీ బస్తీకి చెందిన కుటుంబానికి పిఎన్ ఫౌండేషన్ కోశాధికారి బూరుగడ్డ రాకేష్‌రాజ్ మంగళవారం ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబ పెద్ద కానరాని లోకాలకు చేరిపోవడంతో కుటుంబ సభ్యులు పడుతున్న పాట్లను ఫౌండేషన్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన ఫౌండేషన్ కోశాధికారి రాకేష్ రాజు వెంటనే 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.

### మానవ సేవే మాధవ సేవగా సేవలు అందిస్తున్నాం

**-హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్**

**శివ్వంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మానవ సేవే మాధవ సేవ లక్ష్యంగా ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు తరపున సేవలు అందిస్తున్నామని హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ అన్నారు. గూడురు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్‌కు 2 లక్షలు వెచ్చించి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి బుచ్చానాయక్, పాఠశాల ప్రత్యేక అధికారి మంజులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల పేర్లపై ట్రస్టుల ద్వారా అనేక విధాలుగా సేవలు అందిస్తున్నామన్నారు. భగళాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ మాట్లాడుతూ శివకుమార్‌గౌడ్ చేస్తున్న మహోన్నత కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి నర్సయ్య, కొత్తపేట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### సిఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**



మాట్లాడుతున్న మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

**నర్సాపూర్, ఆగస్టు 22,ప్రభాతవార్త:** నేడు మెదక్‌లో సిఎం కెసిఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ, 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. ఈ సందర్భంగా ఈనెల 23న మెదక్‌లో నిర్వహించే సిఎం కెసిఆర్ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజక వర్గం నుండి 650 వాహనాల్లో 40 వేల మందిని తరలించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థచైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, నాయకులు అశోక్‌గౌడ్, పైడి శ్రీధర్‌గుప్త, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్లు రాజుయాదవ్, వెంకట్రామ్‌రెడ్డి,ఇంచార్జులు ఆదర్శ్‌రెడ్డి, మాణిక్యం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, రమణగౌడ్,కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్, బిక్షపతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆటోను ధ్వంసం చేసిన గుర్తు తెలియని దండగులు

**కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సంగాయి పేట గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం నరేష్ తన ఆటోను రోజు మాదిరిగానే అతని ఇంటి ముందు నిలిపి ఉంచారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆటోను ధ్వంసం చేశారు. బాధితుడు నరేష్ మాట్లాడుతూ తన జీవనాధారమైన ఆటోను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న బీజేవైఎం నేతలు

### నిరుద్యోగ భృతి చెల్లించాలంటూ

## బిజెవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

**చేర్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నిరుద్యోగ భృతి చెల్లించాలని బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై నాయకుల, కార్యకర్తలతో కలిసి పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశమంతరెడ్డి, సురేష్‌గౌడ్ మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల నినాదంతో ఎందరో నిరుద్యోగులు ప్రాణత్యాగాలు చేసి తెలంగాణాను సాధించుకుంటే సీఎం కేసిఆర్ మోసపూరిత మాటలతో నిరుద్యోగులను, రైతులను తప్పుదోవపట్టిస్తున్నాడన్నారు. ఎన్నికల్లో అనేక హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్నాడని నిరుద్యోగులందరికి రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తామని కాలం గడిపాడే తప్పా ఎక్కడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైన నిరు ద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేదంటే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీ నర్ దండ్యాల లక్ష్మారెడ్డి, బీజేపి రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్‌రడ్డె, జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కమ్మశ్రీను, ఆవుల అజిత్ యాదవ్, అప్పల బాబు, పల్లపు బాబు, ప్రవీణ్‌గౌడ్, యామ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను ఓటు బ్యాంకుగా చూస్తున్న ప్రభుత్వాలు

### -బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్



బిసి చైతన్య యాత్రలో బిసి నాయకులు

**అక్కన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలను ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని బిసి సంక్షేమ సంఘం నియో జకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఆరోపి ంచారు. మంగళవారం గోవ ర్ధనగిరి గ్రామంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పల్లె పల్లెకు బిసి, ఇంటింటికి బిసి చైతన్యయాత్ర నిర వ్రహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికశాతంఉన్న బిసివర్గాలకు ప్రభుత్వం పట్టించు కోవడం లేదని, ఎన్నికల సమయంలో బిసిల మీద సవతి తల్లి ప్రేమలు వెళ్లబోస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా బిసిలు చైతన్యవంతులై బిసి సామాజిక వర్గాలకు చెందిన వారికే ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పూదరి రవిందర్‌గౌడ్, ఇల్లందుల సత్తన్నగౌడ్, ఈసంపల్లి రాజు, సలీం, రఫీక్ పాల్గొన్నారు.

## ముదిరాజులను విస్మరించిన సీఎం కేసీఆర్



మాట్లాడుతున్న ముదిరాజ్ కులస్తులు

**నార్సింగి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళవారం ముదిరాజులు మీడియాతో మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో ముదిరాజు కులానికి చెందిన ఒక్క టికెట్‌కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. అసెంబ్లీలో ముదిరాజుల గొంతు వినిపించకుండా కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభాకలిగిన కులం అంటే కేసీఆర్‌కు లెక్క లేదన్నారు. కేసీఆర్‌ను రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపాలని ముదిరాజులు తీర్మాణం చేసుకున్నారు. కేసీఆర్ దొరల పాలన గడీల పాలన అంతమొందించేందుకు ముదిరాజులు కంకణం కట్టుకున్నారు. కార్యక్రమంలో బోండ్ల శ్రీనివాస్, పోచమ్మల బిక్షపతి, ఆంజనేయులు, గుర్రాల స్వామి, జెట్టి చంద్రం, కుక్కల రాములు, తాటికొండ సిద్ధరాములు, గడ్డమీది నరసింహులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోను సన్మానించిన మైనార్టీ నాయకులు



ఎమ్మార్వోను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

**నార్సింగి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** తహశీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో షేక్‌కరీంను బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో మండల మైనారిటీ నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ డైరెక్టర్ ఎండీ. రబ్బాని, వార్డు సభ్యులు ఎండీ ఫరీద్, ఎండీ జమీర్, ఎస్ఎంసి చైర్మెన్ ఎండీ బాఖర్, నాయకులు లాయఖ్‌పాషా, యూసుఫ్, గౌస్, సాదఖ్, ముజీబ్‌లు పాల్గొన్నారు.

## కుష్టివ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి...

**నార్సింగి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం నాడు ప్రభుత్వ దావకాన సిబ్బందితో కలిసి ఇంటింటా కుష్టివ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ లెప్రసి క్లినిక్ మరియు ట్రైనింగ్ సెంటర్ హైదరాబాద్ రాష్ట్ర ఎల్సిడిసి మానిటర్ డాక్టర్ సుధ సందర్శించారు. అనంతరం ప్రభుత్వ దావకాన రికార్డులను పరిశీలించారు. డాక్టర్ మాట్లాడుతూ స్పర్శలేని మచ్చలు ఉన్న వారిని వైద్యాధికారి పరీక్షించి వైద్యం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టి నివారణ అధికారులు శంకర్ రాథోడ్, పీఎంఓ, లక్ష్మణ్, డిపిఎమ్ఓ అర్జున్, సాయి కిరణ్, ఎంఎల్‌హెచ్ పి. శ్రీనివాస్, హెచ్ఈఓ హెచ్ఎ కృష్ణాగౌడ్, ఆశ కార్యకర్తలు లావణ్య పాల్గొన్నారు.



కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ఇంటింటి ప్రచారం

# పోలీసులు సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి

### సిద్దిపేట సిపి శ్వేత

**గజ్వేల్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** పోలీస్ అధికారులు, సిబ్బంది సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత సూచించారు. మంగళవారం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌ను సిపి శ్వేత సందర్శించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రాత్రి సమయంలో పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పరిశోధనలో ఉన్న కేసులను త్వరగా చేదించాలని అన్నారు. ఫంక్షనల్ వర్టికల్ వారిగా సిబ్బందిని, అధికారులను నియమించడం జరిగిందని, ఆ విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా పెట్టి వారి కదలికలను తనిఖీ చేయాలన్నారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. విపిఓ వార్డు పోలీస్ ఆఫీసర్ వారంలో రెండు మూడు సార్లు సంబంధిత వార్డులను, గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిసిటిఎన్ఎస్(క్రైమ్ మరియు క్రిమినల్ ట్రాకింగ్ నెటవర్క్ అండ్ సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తులను మరియు ఎఫ్ఐఆర్‌లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజర్ ఆన్‌లైన్‌లో ప్రతిరోజు ఎంటర్ చేయాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి రమేష్, పట్టణ సిఐ జాన్‌రెడ్డి, అదనపు సిఐ రంగకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నగదు రివార్డు అందజేస్తున్న సిపి శ్వేత

### కేసును చేదించిన పోలీసులకు నగదు రివార్డు

ఇటీవల ఒక అమ్మాయిపై అత్యాచారంకు పాల్పడిన నిందితున్ని పట్టుకున్న పోలీసులకు మంగళవారం సిద్దిపేట సిపి శ్వేత నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ప్రేమ జంట చెట్టు కింద కూర్చొని ఉండగా గుర్తుతెలియని వ్యక్తి అక్కడికి వెళ్ళి తాను పోలీస్‌ను అని చెప్పి జేబులో ఉన్న ఐడి కార్డు చూపించి వారిని బెదిరించాడు. అబ్బాయిని కొట్టి అక్కడి నుంచి పంపించి అమ్మాయిని తన బైక్‌పై ఎక్కించుకొని అక్కడికి సమీపంలో ఉన్న ఓ అటవీ ప్రాంతానికి తీసుకెళ్ళి బలవంతంగా అత్యాచారం చేశాడు. దీంతో ఆ అమ్మాయి సదరు వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ్వేల్ ఎసిపి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటుచేసి టెక్నాలజీ ద్వారా చాకచక్యంగా నిందితుడు హైద్రాబాద్‌లోని బోడుప్పల్‌లో గల యాదవ బస్తికి చెందిన చింతల చంద్రయ్య(45)గా గుర్తించి పట్టుకొని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కేసును చేదించిన గజ్వేల్ రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి, జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్, కానిస్టేబుళ్ళు సత్యనారాయణ, రమేష్, శశికాంత్, లింగం, వెంకటేశ్వర్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, శ్రీకాంత్, రమేష్‌లను సిపి శ్వేత అభినందించి నగదు రివార్డును అందజేశారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ కలెక్టర్

**వర్గల్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** వర్గల్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం సిద్దిపేట జిల్లా డిప్యూటీ కలెక్టర్ గరిమ అగర్వాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళలకు ప్రత్యేక సేవలను గురించి వివరించారు. త్వరలోనే నూతన ఆసుపత్రి భవనం నిర్మాణానికై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాలిగామ లతా రమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మహిళ రిపోర్టును పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్



మాట్లాడుతున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

## సీఎం సభను విజయవంతం చేయాలి

### మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**నార్సింగి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నార్సింగి మండలంలో మంగళవారం నాడు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఆర్యవైవ్య భవనంలో నిర్వహించిన సభలో పాల్గొని నార్సింగి మండల బీఆర్ఎస్ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు భారీ ఎత్తున పాల్గొని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి బొకేలు అందించి శాలువాలతో సన్మానించారు. టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకొని స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఈనెల 23న మెదక్ కలెక్టరేట్ వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌రాక భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని కార్యకర్తలకు సూచించారు. భారీ ఎత్తున యువకులను ప్రోత్సపరిచేలా సీఎం సభను విజయవంతం చేయాలని ట్రావెల్ ద్వారా తీసుకెళ్లిన ఆ ప్రజలను తిరిగి ఇంటికి తీసుకొచ్చేంత వరకు వారికి క్షేమాన్ని దగ్గరుండి చేసుకోవాలని ఆ కార్యకర్తలకు సూంచించారు. అందరు కూడా కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు. ఎవరిలో ఎటువంటి మనస్పర్థలు లేకుండా ప్రతి కార్యకర్తను దక్కించుకొని వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చేర్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త :** చేర్యాల పట్టణంలోని పెద్దమ్మగడ్డకు చెందిన పల్లపు వెంకటమ్మ గత మూడు రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్‌రెడ్డి,కొమురవెళ్ళి దేవస్థానం కమిటి మెంబర్ పచ్చిమడ్ల సిద్ధిరాములు మంగళవారం ఆబీద కుటుంబాన్ని పరమార్శించి ఆర్థిక సహాయం అందించారు. నిమ్మరాజీవ్‌రెడ్డి రూ.5వేలు, పచ్చిమడ్ల సిద్ధిరాములు 25కేజీల రైస్‌బ్యాగ్‌ను అందించారు.వారి వెంట శివరాత్రి మల్లయ్య, బోధాసు భాస్కర్, పల్లపు కనకరాజు, ఆలకుంట యాదగిరి భోధ శివయ్య, బోదాసు రాజు తదితరులు ఉన్నారు.

